# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధకుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు నిర్వహించారు . పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలకు అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి, అదనపు డీసీపీ (సి.ఏ.ఆర్) కే. రామ్ చందర్ రావు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా వారు బాబు జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుంటూ ఆయన జీవిత విశేషాలను వివరించారు. 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలో జన్మించిన జగ్గీవన్ రామ్ చిన్ననాటి నుంచే కుల వివక్ష, అంటరానితనం వంటి సమస్యలను ఎదుర్కొన్నారు. అయితే తన దృఢ సంకల్పంతో ఆ అడ్డంకులను అధిగమించి విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకురావాలని కృషి చేశారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం 1935లో అఖిల భారత అనగారిన వర్గాల లీగ్‌ను స్థాపించారు. భారిత రాజకీయాల్లో ఐదు దశాబ్దాలకు పైగా సేవలందించిన ఆయనే, 1971 యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారు. అనంతరం ఉప ప్రధానిగా, అలాగే వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవంలో కూడా విశేషంగా సేవలందించారు. దేశ అభివృద్ధికి ఆయన చేసిన కృషి



అపారమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సతీష్ (వెల్ఫేర్ & హోంగార్డ్స్), వినోద్ (ట్రాఫిక్), స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు సంతోష్ రెడ్డి, సాయన్న, సీసీఆర్‌బీ ఎస్సైలు శివరాం, విజయ్ కుమార్, పోలీస్ కార్యాలయం సూపరింటెండెంట్ శంకర్ తదితరులు పాల్గొన్నారు. పోలీస్ శాఖకు చెందిన వివిధ విభాగాల సిబ్బంది, హోంగార్డులు కూడా హాజరయ్యారు.

# డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

## సామాజిక వివక్షతను ఐక్యంగా ఎదుర్కోవడమే ఘనమైన నివాళి

## కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్యాల గోవర్ధన్

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్యాల గోవర్ధన్, 9వ డివిజన్ కార్పొరేటర్ సురేఖ అమర్ సింగ్, బహుజన సేవా సొసైటీ అధ్యక్షులు మారుతి ప్రవీణ్ ల ఆధ్వర్యంలో స్థానిక రైల్వే కమాన్ వద్ద గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి సభలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రంలోని చందర్ గ్రామంలో దళిత కుటుంబంలో జన్మించారని, భారతదేశ రాజకీయ చరిత్రలో ఆయన జీవితం సువర్ణ అక్షరాలతో లిఖించదగినదని అన్నారు. 40 ఏళ్ల పాటు ఏకచక్రాధిపత్యంగా ఉత్తమ పార్లమెంటేరియన్ గా భారత ప్రధానిగా దేశానికి అనేక సేవలు అందించారు అన్నారు, ఆయనకు



భారతరత్న ఇచ్చి గౌరవించుకోవాలని అన్నారు. ఏ స్థాయి పదవులు ఉన్న కుల వ్యవక్షితను ఎదుర్కోవడం తప్పడం లేదని అన్నారు. సుప్రీంకోర్టు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాను రద్దు చేస్తూ తీర్పు ఇవ్వడం అంటే దళితుల పట్ల ఏ విధమైన సామాజిక వివక్ష కనబడుతుందో అర్థం చేసుకోవాలని, మరోవైపు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను విద్యకు దూరం చేసే పద్ధతుల్లో హైకోర్టు ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థుల నుండి తీసుకోవాలని తీర్పుని ఇవ్వడం పట్ల విద్యా హక్కుని నీరుగా చేస్తున్నాయని అన్నారు. న్యాయవ్యవస్థ కూడా సామాజిక వివక్షతకు నిదర్శనంగా నిలుస్తున్నాయని వాటిని రూపుమాపడమే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కి అర్పించే ఘనమైన నివాళి అన్నారు.

# బాన్సువాడలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





బాన్సువాడ బతుకమ్మ : వివక్షతకు వ్యతిరేకంగా, సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు బాబు జగజీవన్ రామ్ అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బాబు జగజీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణంలో ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పోచారం , ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజ్ , బాన్సువాడ సబ్ కలెక్టర్ కీరణ్మయి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు,భారతదేశానికి విశిష్ట సేవలు అందించిన గొప్ప నాయకుడు.వెనుకబడిన ప్రాంతాల నుంచి వచ్చి అనేక సవాళ్లను ఎదుర్కొని ఉన్నత స్థానాలకు ఎదిగిన మహోన్నత వ్యక్తిగా ఆయనను కొనియాడారు, దేశ రాజకీయాల్లో సమానత్వానికి ప్రతీకగా నిలిచిన నాయకుడిగా బాబు జగజీవన్ రామ్ ఎప్పటికీ గుర్తుండిపోతారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ప్రమాదంలో రైతు మృతి





భీమ్‌గల్, బతుకమ్మ: మండలంలోని బెజ్జోరా గ్రామంలో ఆదివారం ఉదయం జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో రైతు మృతి చెందిన ఘటన తీవ్ర విషాధాన్ని నింపింది. సంఘటన వివరాల్లోకి వెళ్తే సంఘటన పూర్వ పరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సుల్లా శ్రీనివాస్ (44)అనే రైతు రోజు వారి వ్యవసాయ పనిలో భాగంగా పొలం కోపించడానికి ట్రాక్టర్ తీసుకొని వెల్లాడు. పొలం కాడి నుండి ఇంటికి ట్రాక్టర్ లో వడ్లు నింపుకొని వస్తుండగా ట్రాక్టర్ అదుపు తప్పడంతో ట్రాక్టర్ పైన ఉన్న శ్రీనివాస్ ట్రాక్టర్ క్రింద పడ్డాడు. ఈ ప్రమాద ఘటనలో క్రింద పడ్డ శ్రీనివాస్ కు తలకు తీవ్ర గాయలై, అధిక రక్త స్రవమ్ జరిగింది. దాంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు సూళ్ల విష్ణువర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు శవ పంచానామా నిర్వహించి, పోస్టుమార్టంనిమిత్తం మృతదేహన్ని ఆర్మూర్ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు.

# ఎల్ఓసీ అందజేత



భీమ్‌గల్, బతుకమ్మ :అనారోగ్యంతో చికిత్స నిమిత్తం నిమ్స్ లో చేరిన భీమ్ గల్ మండల కేంద్రానికి చెందిన మధ్నూర్ లావణ్య కుటుంబ సభ్యులకు ఆదివారం ఎల్ ఓ సీని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఎల్ ఓ సీని అందజేశారు. భాధితురాలి చికిత్స కోసం అవసరమాయ్యే రూ. లక్ష 50 వేల ఎల్ ఓ సీని ఎమ్మెల్యే మంజూరు చేయించి వారికి అందజేశారు. తమకు ఆపదలో సమయంలో ఆర్థికంగా ఆదుకొన్న ఎమ్మెల్యే కు వారి కుటుంబూ సభ్యులు కృతజ్ఞతలు తెలియ జేశారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద ఆదివారం గ్రామ సర్పంచ్ ఇందురు సునీత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన సంఘ సంస్కర్త బాబు జగ్జివన్ రావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ షేక్ నిస్సార్, వార్డు మెంబర్లు ఆమంద్ వెంకటేష్, పూజిత నరేష్, కర్క అశోక్, వడ్ల నరేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

